పెరుగుతున్న ప్రాజెక్టు నీటిమట్టం

- శాలిగౌరారం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులు
- ప్రస్తుతం 5 అడుగులు
- ఈ వేసవిలో నిండేలా ప్రణాళిక
- శ్రమదానం చేసి సహకరిస్తున్న రైతులు


శాలిగౌరారం ప్రాజెక్టు

శాలిగౌరారం: జిల్లాలో మధ్యతరహా ప్రాజెక్టుల్లో ఒకటైన శాలిగౌరారం ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. మూసీ నది నుంచి ప్రాజెక్టులోకి రాచకాల్వ ద్వారా వరద నీరు వచ్చి చేరుతుండంతో ప్రాజెక్టు నీటిమట్టం పెరుగుతోంది. మూసీ నదిలోని వరద నీటిని శాలిగౌరారం ప్రాజెక్టులోకి రాచకాల్వ ద్వారా మళ్లించేందుకు మండుతున్న ఎండలను సైతం లెక్క చేయకుండా ఆయకట్టు రైతులు శ్రమదానం చేస్తూ రాచకాల్వలో చెత్తచెదారాన్ని తొలగిస్తున్నారు.

కాలువలకు నీటిని నిలిపివేయడంతో..

మూసీ నది నుంచి శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చేందుకు పల్లివాడ వద్ద ఆనకట్ట నిర్మించారు. పల్లివాడ ఆనకట్టకు ఎగువ భాగంలో ఆసిఫ్‌నహర్, భీమలింగం, ధర్మారెడ్డి, బునాదిగాని, పిల్లాయిపల్లి, బాచారం ఆనకట్టలు ఉన్నాయి. ఈ ఆనకట్టల వద్ద మూసీ నదికి ఇరువైపులా ఉన్న కాలువల పరిధిలో పంటలకు ప్రస్తుతం నీటిని నిలిపివేశారు. దీంతో మూసీ నీరు నేరుగా పల్లివాడ ఆనకట్ట మీదుగా మూసీ నదిలోకి ప్రవహిస్తోంది. పల్లివాడ ఆనకట్ట వద్ద ఉన్న హెడ్‌రెగ్యూలేటర్ నుంచి శాలిగౌరారం ప్రాజెక్టు రాచకాల్వలోకి నీటిని మళ్లించడంతో వరద నీరు శాలిగౌరారం ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది.

డెడ్ స్టోరేజీ నుంచి 5 అడుగులకు..

శాలిగౌరారం ప్రాజెక్టు 1200 ఎకరాల విస్తీర్ణంలో 21 అడుగుల నీటి సామర్థ్యంతో 5వేల ఎకరాల ఆయకట్టు కలిగి ఉంది. ప్రస్తుత యాసంగి పంటకు నీరందించే క్రమంలో ప్రాజెక్టు నీటిమట్టం డెడ్ స్టోరేజీకి చేరుకుంది. ఈ క్రమంలో మూసీ నదిపై ఎగువ భాగంలో ఉన్న ఆనకట్టల నుంచి దిగువకు వరదనీరు రావడం, పల్లివాడ ఆనకట్ట నుంచి రాచకాల్వకు వరద నీటిని మళ్లించడంతో వారం రోజులుగా ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చి చేరుతోంది. మంగళవారం నాటికి ప్రాజెక్టు నీటి మట్టం 5 అడుగులకు చేరుకుంది.

మత్తడి దూకుతున్న అనుసంధాన చెరువులు

శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే ప్రధాన రాచకాల్వకు రామన్నపేట, నార్కట్‌పల్లి, శాలిగౌరారం మండలాలకు చెందిన పలు చెరువులు, కుంటలు అనుసంధానమై ఉన్నాయి. రాచకాల్వ ద్వారా వస్తున్న వరదనీరు నేరుగా ఆయా చెరువుల్లోకి చేరడంతో ఆయా మండలాలకు చెందిన చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో నిండాయి. మండలంలోని ఎన్‌జి కొత్తపల్లికి చెందిన కందికుంట, గారెకుంట చెరువులు పూర్తిస్థాయిలో నిండి అలుగులు పోస్తుండడంతో ఆ వరద నీరు నేరుగా శాలిగౌరారం ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. ఈ వేసవిలోనే మూసి నది వరదతో ప్రాజెక్టు నిండేలా అధికారులు ప్రణాళిక చేస్తున్నారు. రైతులు కూడా శ్రమదానం చేసి ప్రాజెక్టు నిండేలా కృషి చేస్తున్నారు.

నీటి వృథాను అరికట్టాలి



"శాలిగౌరారం ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చే రాచకాల్వను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలి. రాచకాల్వపై ఉన్న తూములకు షట్టర్లు బిగించి నీటి వృథాను అరికట్టాలి. రైతుల శ్రమదానాలు చేసి రాచకాల్వను శుభ్రపరచడంతోనే ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చి చేరుతోంది.
–చామల వెంకటరమణారెడ్డి, రైతు, రామగిరి

ప్రాజెక్టును నింపడమే లక్ష్యం



"శాలిగౌరారం ప్రాజెక్టు ఆయకట్టు రైతులు, స్థానిక నాయకుల సమన్వయంతో రాచకాల్వ వెంట పర్యవేక్షణ చేస్తున్నాం. రైతులు శ్రమదానం చేస్తూ ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చేలా ప్రయత్నిస్తున్నారు. ఈ వేసవిలో ప్రాజెక్టును నింపడమే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తున్నాం.
– రాములు, ఇరిగేషన్ ఏఈ, శాలిగౌరారం ప్రాజెక్టు

క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం


వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

నల్లగొండ: నల్లగొండలోని హైదరాబాద్ రోడ్డులో గల విద్యుత్ ఎస్ఈ కార్యాలయంలో మంగళవారం విద్యుత్ సిబ్బందికి యశోద ఆస్పత్రి హెల్త్ స్క్రీనింగ్ క్యాంపు ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 225 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా యశోద ఆస్పత్రి వారికి 1104 యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏడీఈ నవీద్ అహ్మద్, యూనియన్ నాయకులు ఎస్.వెంకటయ్య, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీల వినతి


వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : అంగన్‌వాడీలకు నష్టం కలిగించే సర్క్యులర్ 1334 ఉపసంహరించుకోవాలని కోరుతు మంగళవారం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బంది ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఐసీడీఎస్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, పాదూరి లక్ష్మీ, ఎల్.రాజేశ్వరి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వెంకన్న

నల్లగొండ రూరల్: జగిని టెక్స్‌టైల్స్, జగిని డెంటల్ కేర్ ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయం ఎదుట మంగళవారం చలివేంద్రాన్ని జగిని వెంకన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జగిని ఆదిత్య, రవి, వెంకటేష్ ,బండారు వెంకన్న, బీవీ కొండల్, గిరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల శ్రమదానం


చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న రైతులు

శాలిగౌరారం: శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే ప్రధాన రాచకాల్వ వెంట మంగళవారం రైతు నాయకులు చామల వెంకటరమణారెడ్డి, చాడ సురేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో శాలిగౌరారం, రామగిరి, తిరుమలరాయునిగూడెం, శాలిలింగోటం, గురుజాల రైతులు శ్రమదానం చేశారు. రాచకాల్వలో నీటి ప్రవాహానికి అడ్డుగా నిలిచిన గుర్రపు డెక్క, చెత్తచెదారాన్ని తొలగించారు. ఒక గ్రూపు రైతులు పల్లివాడలోని హెడ్‌రెగ్యూలేటర్ వద్ద చెత్తచెదారాన్ని తొలగించగా మరో గ్రూపు రైతులు తుర్కపల్లి, జాలవాగు వద్ద రాచకాల్వలో చెత్తను తొలగించారు. శ్రమదానంలో ఆయా గ్రామాలకు చెందిన సుమారు 30 మంది రైతులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు

నల్లగొండ: అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు ఉంటుందని డీఈఓ బొల్లారం భిక్షపతి అన్నారు. ఖాజాభోలీ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు సయిదా ఖాతూన్ పదవీ విరమణ సందర్భంగా మంగళవారం పట్టణంలోని లెక్చరర్ల భవన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ కత్తుల అరుంధతి, సయ్యద్ షౌకత్ అలీ, ఎం.సోమయ్య, భిక్షపతి, ఎడ్ల సైదులు, ఫణికుమార్, ఖుర్షీద్, శ్రీనివాస్‌గౌడ్, ఎం.ఎ.గఫూర్, షహస్ తయ్యబ్, రాములు అంబటి అంజయ్య, జక్కల రూబెన్ పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో బెట్టింగ్ పాల్పడిన యువకుడు?

చిట్యాల: ఐపీఎల్‌లో బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లుగా భావిస్తున్న చిట్యాల మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువకుడిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లుగా మంగళవారం రాత్రి తెలిసింది. ఆ యువకుడు కొంత కాలంగా క్రికెట్ బెట్టింగ్ పాల్పడుతున్నట్లుగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు గుర్తించారు. అతడిని సోమవారం అదుపులోకి తీసుకుని పూర్తి వివరాలను రాబట్టే ప్రయత్నాన్ని పోలీసులు చేస్తున్నట్లు సమాచారం. కాగా ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించలేదు.

గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

- భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్


మర్రిగూడ: శివన్నగూడ రిజర్వాయర్ పనులను పరిశీలిస్తున్న బూర నర్సయ్యగౌడ్, తదితరులు

మునుగోడు: తనకు ఓటువేసి గెలిపిస్తే మునుగోడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. మునుగోడులో నూతనంగా ఏర్పాటు చేసిన బీజేపీ కార్యాలయాన్ని మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ పదేళ్లుగా ప్రధాని మోదీ పేద ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నాడని, వాటిని యథావిధిగా కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ బీజేపీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణు, బొడిగే అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, బొడ్డు నాగరాజు గౌడ్, మాదగోని నరేందర్ గౌడ్, బండారి యాదయ్య పాల్గొన్నారు.

న్యాయమైన పరిహారం అందించాలి

మర్రిగూడ: డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న శివన్నగూడ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు, ముంపు గ్రామస్తులకు న్యాయమైన పరిహారం అందించాలని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మంగళవారం రిజర్వాయర్ పనులను పరిశీలించిన అనంతరం నర్సిరెడ్డిగూడెం ముంపు గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శివన్నగూడలో బీజేపీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం, మల్లన్నసాగర్ తరహాలో శివన్నగూడ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించకపోగా.. అర్హులైన వారికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పాల్వావత్ రాజేందర్‌నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, మునుగోడు కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, యాస అమరేందర్‌రెడ్డి, పిట్టల శ్రీనివాస్, యాస అశోక్‌రెడ్డి, గ్యార గోపాల్, చిట్యాల యాదగిరిరెడ్డి, బోయపల్లి రాజుగౌడ్, పగిళ్ల లింగస్వామి, పందుల రాములుగౌడ్, పగడాల నగేష్, కొంపల్లి నాగరాజు, జిల్లా కిశోర్, వెంకటేష్, యాదగిరి, నవీన్ పాల్గొన్నారు.

ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తి చేస్తాం

నార్కట్‌పల్లి : పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి ఓట్లు వేస్తే బి. వెల్లంల గ్రామంలోని ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తానని భువనగిరి నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య అన్నారు. మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డితో కలిసి మండలంలోని బి.వెల్లంల గ్రామ సమీపాన గల ఉదయ సముద్రం ప్రాజెక్టులో భాగమైన చెరువు, పంపుహౌజ్‌ను సందర్శించి మాట్లాడారు. రూ.200 కోట్లు ఖర్చు చేస్తే పూర్తయ్యే ప్రాజెక్టును నిరుపయోగంగా ఉంచి రైతుల గోసకు కారణమైన గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఊరికే వదిలిపెట్టరని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొరివి శంకర్, పాల్వాయి భాస్కర్ రావు, మునుకుంట్ల గణేశ్, నడింపల్లి శ్రవణ్, మేడబోయిన శ్రీనివాస్, రామలింగం, నవీన్‌రెడ్డి, సంతోష్, రాజు, సత్తిరెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించి మోసపోవద్దు


కనగల్ : రిజిస్టర్లు పరిశీలిస్తున్న తహసీల్దార్ పద్మ, డీపీఎం రామలింగయ్య

మర్రిగూడ: రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని చండూరు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం సూచించారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా లక్ష టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. నేటి వరకు రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.78 కోట్లు చెల్లించాల్సి ఉండగా రూ.65 కోట్లు రైతుల అకౌంట్లలో జమ చేశారని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలు జరిగినా సహించబోమని హెచ్చరించారు. ఆయన వెంట సివిల్ సప్లయ్ డీఎం నాగేశ్వర్‌రావు, తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆర్ఐ హబీబ్, ఏపీఎం ప్రభాకర్, సీసీ భారతమ్మ, ఏఈఓ విజయ్‌కుమార్, మహిళా సమాఖ్య సభ్యులు గీత, శాంతి, రైతులు రాజేందర్‌రెడ్డి, గోపాల్, యాదయ్య, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

కనగల్: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని తహసీల్దార్ పద్మ అన్నారు. మండల పరిధిలోని ఏమిరెడ్డిగూడెం, దోరెపల్లి, శాబ్దుల్లాపురం, రేగట్టె, తిమ్మన్నగూడెం, శేరి లింగోటం, తేలకంటిగూడెం, దర్వేశిపురం గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం డీపీఎం రామలింగయ్య, ఏపీఎం సంకు హరితో కలిసి పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. వారివెంట ఆర్ఐ ప్రసాద్ సీసీలు నర్సింహ, విజయ కుమారి, ప్రభాకర్, సీఆర్‌పీ జానకి ఉన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న చండూరు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం

చండూరు: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ సుబ్రహ్మణ్యం అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు మంగళవారం చండూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ధన ప్రవాహం, మద్యాన్ని నిరోధించడంతోపాటు ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి అన్ని టీంల సభ్యులు చొరవచూపాలన్నారు. చండూరు మండల తహసీల్దార్ దశరథ, పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ దేవాసింగ్, స్థానిక ఎంపీడీఓ అనురాధ, మాస్టర్ ట్రైనర్లు సోమయ్య, వెంకటేశ్వర్లు, ఎలక్షన్ డీటీ దీపక్ పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలి


నల్లగొండ టూటౌన్ : ఇంటింటి ప్రచారం చేస్తున్న గోలి మధుసూదన్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని 19వ వార్డులో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి మోదీ ప్రధానమంత్రి అయ్యేందుకు ప్రజలందరూ బీజేపీకి ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బీపంగి జగ్జీవన్ రామ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావెళ్ల కాశమ్మ, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నారగోని సైదులు, పగిడి మహేష్, తార, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని ఏమిరెడ్డిగూడెం గ్రామంలో మంగళవారం ఆయన ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మోదీకే తిరిగి పట్టం కట్టాలన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో కనగల్ బీజేపీ మండల అధ్యక్షుడు పులకరం భిక్షం, ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న, బూత్ అధ్యక్షుడు దేప శ్రీధర్‌రెడ్డి, కోటిరెడ్డి, దేప భూపాల్‌రెడ్డి, గున్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, దేప నర్సిరెడ్డి, సుభాష్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మాదగోని బాలకృష్ణ, మల్లేపల్లి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఇంటింటి ప్రచారం

కేతేపల్లి: ప్రజా సమస్యలపై పోరాడే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు కోరారు. సీపీఎం అభ్యర్థికి మద్దతుగా మంగళవారం మండలంలోని తుంగతుర్తి గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ మండల కార్యదర్శి సీహెచ్.లూర్ధుమారయ్య, కూకుట్ల శోభన్, శ్రీనివాస్‌రెడ్డి, మర్రి సోమయ్య, బొప్పని జానయ్య, చింతమళ్ల భిక్షం, లింగంపల్లి వెంకన్న, ధనరాజ్ పాల్గొన్నారు.

గుండ్రాంపల్లి గ్రామంలో..

చిట్యాల: నిత్యం ప్రజల పక్షాన పోరాడే సీపీఎం లోక్‌సభ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి కోరారు. మంగళవారం గుండ్రాంపల్లి గ్రామంలో సీపీఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ సీపీఎం అభ్యర్థిని గెలిపిస్తే పేదలకు మేలు జరుగుతుందన్నారు. పార్టీ గ్రామశాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, కోఆప్షన్ మెంబర్ ఎండీ జహంగీర్, జోగు లక్ష్మయ్య, బుస్సు లింగస్వామి, కత్తుల నర్సింహ, నారంరెడ్డి గణేశ్, లింగస్వామి, వెంకటేష్, ఐలయ్య పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని కరపత్రాల పంపిణీ

మర్రిగూడ: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మంగళవారం మేటిచందాపురం గ్రామ పరిధిలోని ఇందుర్తిలో ప్రచార కరపత్రాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న వ్యక్తి జహంగీర్ అని అన్నారు. కార్యక్రమంలో పగిళ్ల మల్లేష్, ఎండీ.గౌసియాబేగం, పగిళ్ల మట్టమ్మ, లవంగి సులోచన పాల్గొన్నారు.

ప్రజా గొంతుక జహంగీర్‌ను గెలిపించాలి

చండూరు(గట్టుప్పల్) : ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అలుపెరుగని పోరాటం చేస్తున్న ప్రజా గొంతుక భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం గట్టుప్పల మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎం పోరాటాల ఫలితంగా పేదలకు భూములు, ఇళ్ల స్థలాలు వచ్చాయన్నారు. సీపీఎం గెలుపుతో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యుడు చాపల మారయ్య, గోపాల్ రెడ్డి, మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్, పడసబోయిన యాదగిరి, నారపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడండి


తిప్పర్తిలో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి

రామగిరి(నల్లగొండ) : గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని డీఆర్‌డీఓ నాగిరెడ్డి అన్నారు. తిప్పర్తి, మాడ్గులపల్లి మండలాల్లో తాగునీటి వసతి, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఎన్ఆర్ఈజీఎస్ పనులపై ఎంపీడీఓలు, ఏపీఓ, ఈసీలు, ఏపీఎం, పంచాయతీ సెక్రటరీలతో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, జెడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, డీఈఓ భిక్షపతి మంగళవారం తిప్పర్తి ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ప్రతి గ్రామంలో కనీసం 150 మంది పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను త్వరితగతిన పూర్తిచేసి జూన్ నెలాకరు వరకు పాఠశాలల్లో విద్యుత్, టాయిలెట్స్ సౌకర్యాలను కల్పించాలన్నారు. మహిళా సంఘాల ద్వారా విద్యార్థులకు స్కూల్ యూనిఫాం కుట్టించేలా తగు చర్యలు తీసుకోవాలని ఏపీఎంలకు సూచించారు. గ్రామ పంచాయతీల్లో బోర్లు ఎండిపోతున్నట్లయితే ముందస్తుగా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల సెక్రటరీలను ఆదేశించారు. పంప్‌సెట్లు పాడైపోతే ఆర్‌డబ్ల్యూఎస్ నిధుల ద్వారా కొత్త మోటార్లను కొనుగోలు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గంగాభవానీ, ఏపీఎం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మంచి నీటి సమస్యలు పరిష్కరించండి

మునుగోడు: గ్రామాల్లో మంచి నీటి సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని డీఆర్‌డీఓ నాగిరెడ్డి సూచించారు. మంగళవారం మునుగోడు ఎంపీడీఓ కార్యాలయంలో మునుగోడు, చండూరు మండలాల ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఐకేపీ ఉద్యోగులకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఏడు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ మాట్లాడుతూ మంచినీటి సమస్య వచ్చినట్లయితే ఆ గ్రామ పంచాయతీ ట్యాకర్ల ద్వారా సరఫరా చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేపట్టాల్సిన పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఉపాధిహామీ కూలీల సంఖ్య పెంచడంతోపాటు అధిక కూలీ డబ్బులు అందేలా చూడాలన్నారు. నర్సరీల్లో మొక్కలు నూరుశాతం పెంచి హరితహారంలో నాటేందుకు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో మునుగోడు ఎంపీడీఓ పూజ, ఎంపీఓలు, ఐకేపీ, ఉపాధిహామీ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తాగు నీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండాలి

నల్లగొండ టూటౌన్: వేసవిలో తాగు నీటి సరఫరాపై మున్సిపల్ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని, నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం నీలగిరి మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తాగు నీటి సరఫరాపై నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులు, నీటి సరఫరా సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. నల్లగొండ మున్సిపాలిటీలోని శివారు కాలనీల్లో నీటి ఎద్దడి రాకుండా ట్యాంకర్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, డీఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలో ఉంటేనే దేశాభివృద్ధి


ఇప్పర్తిలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్న గంగిడి మనోహర్‌రెడ్డి

మునుగోడు: బీజేపీ అధికారంలో ఉంటేనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇప్పర్తి గ్రామంలో ఆయన కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలుచేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. అలాంటి పార్టీకి ఓట్లువేస్తే ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడే బూర నర్సయ్యగౌడ్‌కు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నర్సింహ, కార్యదర్శి బొడిగే అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, ముంగి ధనంజయ్య, భవనం మధుసూదన్ రెడ్డి, బొడ్డు నాగరాజుగౌడ్, మాదగోని నరేందర్ గౌడ్, బండారి యాదయ్య, కంభంపాటి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా ఎదుర్కోలు మహోత్సవం


ఎదుర్కోలు మహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని రామగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా మంగళవారం రాత్రి శ్రీసీతారామచంద్ర స్వామి ఎదుర్కోలు మహోత్సవం వైభవంగా కొనసాగింది. ముందుగా భేరి పూజ దేవతాహ్వానం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి అమ్మవార్ల తరపున భక్తులు పెద్దలుగా వ్యవహరించారు.

నేడు సీతారాముల తిరుకల్యాణం

రామగిరి రామాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం తిరుకల్యాణ మహోత్సవం జరుగనుంది. ఉదయం నిత్యనిధి అర్చనలు, హోమబలిహరణములు, ఆరగింపు, తీర్థ ప్రసాదాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం తిరుకల్యాణ కార్యక్రమం ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం 12 గంటలకు వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ తిరుకల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం హనుమాన్ వాహన సేవ చేస్తారు. మంగళ వాయిద్యాల నడుమ కలెక్టర్ హరిచందన కల్యాణ తలంబ్రాలు సమర్పించనున్నట్లు ఆలయ ఈఓ జయరామయ్య తెలిపారు. సీతారాముల కల్యాణానికి రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరుకానున్నారు.

శాలిగౌరారంలో..


శాలిగౌరారం: అత్యంత పురాతన ఆలయంగా పేరుగాంచిన శాలిగౌరారం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 వరకు కనులపండువగా జరుగనున్నాయి. ప్రతీ సంవత్సరం చైత్రశుద్ధ పంచమి రోజున ప్రారంభమై చైత్రశుద్ధ పౌర్ణమి వరకు ఈ వేడుకలు వైభవంగా కొనసాగుతుంటాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం అంకురార్పణ, మత్స్యంగ్రహణం, అగ్నిప్రతిష్ఠ, నిత్యహోమం కార్యక్రమాలు జరిగాయి. 17న తిరుమంజనం, ధ్వజారోహణం, గరుడముద్ద, నిత్యహోమం, బలిహరణం, దేవతాహ్వానం, రాత్రి ఎదుర్కోళ్లు, రాత్రి 10.30 గంటలకు శ్రీసీతారామచంద్రస్వామివారి కల్యాణోత్సవం, 18న నిత్యహోమం, హనుమదోత్సవం, భక్తుల మొక్కుడు సేవలు, 19న బలిహరణం, పొన్నసేవ, భక్తుల మొక్కుడు సేవలు, 20న గరుడసేవ, భక్తుల మొక్కుడు సేవలు, 21న పూర్ణాహుతి, చక్రవరి, అవభృతస్నానం, రాత్రి దోపోత్సవం, 22న సామూహిక విష్ణుసహస్రనామ పారాయణం, దేవతోధ్యాసన శ్రీపుష్పయాగం, రాత్రి ఏకాంత సేవలు, 23న స్వామివారు గ్రామానికి విచ్చేయడంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

శ్రీరామనవమి ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు

కేతేపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీ రామ నవమి వేడుకలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. కొర్లపహాడ్, బండపాలెం, కేతేపల్లి, చీకటిగూడెం గ్రామాల్లో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాల్లో శ్రీరామ నవమిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. బండపాలెంలో రాతిగుట్టపై వెలిసిన ఆలయంలో, కొర్లపహాడ్ రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలను ప్రతిఏటా ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ.

మర్రిగూడ: శ్రీరామ నవమి సందర్భంగా మండల కేంద్రంతోపాటు మేటిచందాపురం పరిధిలోని ఇందుర్తి, రాంరెడ్డిపల్లి పరిధిలోని తానేదారుపల్లి, శివన్నగూడ, దామెరభీమనపల్లి గ్రామాల్లో ఆంజనేయ స్వామి ఆలయాలను ముస్తాబు చేశారు. బుధవారం శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించనున్నారు.

ఇండోర్ స్టేడియంలో స్విమ్మింగ్ పూల్ ప్రారంభం


స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభిస్తున్న జిల్లా యువజన క్రీడల అధికారి మక్బూల్ అహ్మద్

నల్లగొండ టూటౌన్: పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో స్విమ్మింగ్ పూల్‌ను జిల్లా యువజన క్రీడల అధికారి మక్బూల్ అహ్మద్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ ఆర్.కిరణ్‌కుమార్, స్విమ్మింగ్ పూల్ ఇన్‌చార్జ్ ఎండీ.నజీరుద్దీన్, పట్టణంలోని యువకులు తదితరులు పాల్గొన్నారు.